# ఆలోచన చేసి ఓటు వేయండి

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపించాం
- మరో అవకాశం ఇవ్వండి
- ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్
- బస్తీల్లో ముమ్మరంగా ఇంటింటా ప్రచారం



**మరువద్దు:** జూబ్లీహిల్స్‌లోని నవ నిర్మాణనగర్ కాలనీవాసులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, నవంబర్ 11: హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించాలని ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ కోరారు. శనివారం జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 76లోని నవ నిర్మాణనగర్ కాలనీవాసులతో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దానం నాగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు వ్యాపారవర్గాలతో పాటు కొన్ని వర్గాల్లో అనేక రకాలైన అపోహలు, భయాందోళనలు ఉండేవన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలు సరిగా ఉంటాయా, నక్సలిజం సమస్య తీవ్రమవుతుందా, కరెంట్ సమస్యలు తీర్చుకోగలమా అని అనుమానాలు ఉండేవన్నారు. అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ చతురతతో పాటు సమర్థమైన పాలన కారణంగా దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందన్నారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరంలో లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తున్నాయని, ప్రపంచ ప్రఖ్యాతి చెందిన సంస్థలు ఇక్కడకు వస్తున్నాయన్నారు. పదేళ్లుగా జరిగిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుందని, అభివృద్ధిని చూసి ఉన్నత వర్గాలు, విద్యావంతులంతా బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. కాలనీల్లో చిన్నచిన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ నిర్మాణనగర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణారావు, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి అరుణ, విజయ్‌కుమార్, రమేష్, కట్టా రాంబాబు, మాధవరావు, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

**బస్తీల్లో ముమ్మరంగా ప్రచారం..**

ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా అన్ని డివిజన్లలోని బస్తీల్లో ముమ్మరంగా ప్రచారం కొనసాగుతోంది.

- జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీలో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.
- స్థానిక నేత సుధాకర్‌రెడ్డి, నాగమణి, ఆది, చెన్నయ్య, శేఖర్, అప్పు, నగేష్, నవీన్, షెట్టి, రాజు తదితరులు పాల్గొన్నారు.
- ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్ బస్తీ అధ్యక్షుడు సంపంగి కిరణ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు రాములు, బాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి. తాటి రాములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.
- వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.
- బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ఎన్‌బీటీనగర్, ఎన్‌బీనగర్, శ్రీరాంనగర్ తదితర బస్తీల్లో కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్ తదితరులు



జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



ఫిలింనగర్‌లోని ఎమ్ఆర్‌సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత మామిడి నర్సింగరావు, ఆవుల రాజన్న తదితరులు

## యువతకు ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చాలి

హిమాయత్‌నగర్,నవంబర్11: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీన పరుస్తుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వల్లీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర ఆరోపించారు.శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లా డుతూ మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు యువత హక్కులను కాపాడేందుకు బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పన్నంగా అప్పగిస్తూ యువతను మోదీ రోడ్డుపాలు చేస్తున్నారని ఆరోపించారు.దేశంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



ఫిలింనగర్‌లోని వినాయక్‌నగర్‌లో ఓ కిరాణా దుకాణం వద్ద బీఆర్ఎస్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న బస్తీ అధ్యక్షుడు సంపంగి కిరణ్, పార్టీ నాయకులు



నాగార్జునహిల్స్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్



గురుబ్రహ్మనగర్ బస్తీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్



పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీలో ప్రచారం నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

